సి. పి. ఆర్. ప్రొడక్షన్స్
సీత గీత దాటితే
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం:
శ్రీధర్
సంగీతం:
కె. వి. మహదేవన్
Nandi

తారాగణం

శ్రీధర్ - చక్రపాణి

కవిత - భవాని

వై. విజయ - నిర్మల

ఎం. పి. ప్రసాద్ - రావి కొండలరావు

సాక్షి రంగారావు - పొట్టి ప్రసాద్

హేమసుందర్ - మల్లాది

విజయరాజు - శంకర్రావు

శ్రీకాంత్ - జి. ఎస్. స్వామి

మరియు

నాట్యతారలు జ్యోతిలక్ష్మి - జయమాలిని

నిర్వహణ

ఏ. పూర్ణచంద్రరావు

నిర్మాత

సి. పి. రెడ్డి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం

శ్రీధర్

సీత గీత దాటితే

కథా సంగ్రహం

కర్తా కారయితా చైవ ప్రేరకశ్చానుమోదకః
సుకృతం దుష్కృతం చైవ చత్వారి స్సమ భాగినః

మంచి పనిగాని, చెడ్డ పనిగాని ఏ ఒక్కరి వలన జరగదు. దాని ఫలితం ఏ ఒక్కరికీ చెందదు.

సీత అందరిలాంటి అతిసామాన్యమైన ఆశలుకల ఆడపిల్ల. కాబోయే భర్తతో కాపురంగూర్చి ఎన్నెన్నో కమ్మటి కలలు గన్నది. భర్త రవికి కూడా కలలున్నాయి, సాహిత్య సాధనలో అత్యున్నత స్థాయిని అందుకోవాలని.

విభిన్న దృక్పథాలుగల ఆ దంపతులు ఒకే గదిలోనే రెండుగోడల్లా కలిసుండి కాపురం సాగిస్తున్నారు. కానీ అదే యింట్లో మేడమీద అద్దెకు దిగిన వేణు, దీప .... ఒకేపందిరికే అల్లుకున్న తీగల్లా పెనవేసుకున్నారు. సీత వారినిచూచి ముచ్చటపడింది. తమ దాంపత్యంకూడా పైవారిలాగే ఉండాలని ఉబలాటపడింది. కానీ దీప అనారోగ్యం, వేణు జీవితానికొక తీరని లోటని తెలిసింది సీతకు. ఆమె అనారోగ్యంతో వేణు కోరికలకు ఆనకట్ట పడింది. సీత పరిస్థితి వేణుకూ తెలిసింది. ఆమెపట్ల అతనికి సాను భూతి కలిగింది. అవే పరిస్థితుల్లో సీతకు అతనంటే తెలియని ఏదో రసాను భూతి కలగబోయే ప్రమాదాన్ని గుర్తించి చలించిపోయింది సీత. పోయి భర్త పాదాలపైనవాలి తన వునికిని గమనించమని, తన ఆశలు తీర్చమని ప్రాధేయపడింది. రవి తన పొరపాటు తెలుసుకుని ఆమె ఆశలు తీర్చుతానని మాటిచ్చాడు. ఆ రోజు సాయంత్రమే వారి నూతన జీవితానికి ప్రారంభమనీ, సాయంత్రం సినిమాకు వెళ్ళడానికి సిద్ధంగా ఉండమన్నాడు.

ఆ సాయంత్రం –

సమస్య పరిష్కారమవుతుందనుకున్న ఆ సాయంత్రం.

సీత, రవి నిండుహృదయాలతో ఒకరికొకరు ఆత్మార్పణ చేసుకోవా లనుకున్న ఆనాటి సాయంత్రం ....

సీత గీత దాటింది !

ఊహించని ఘోరం జరిగింది ! !

సీత తప్పు చేసిందని రవి అనుకొన్నాడు. దానికి రవి బాధ్యత ఉందని సీత అభిప్రాయపడింది.

ఇన్ని జరిగిన ఆ సాయంత్రంతో సీత జీవితానికి చీకటి పడింది.

ఆమె రహస్యాన్ని కడుపులో దాచుకున్నాడు రవి !

కానీ కడుపులోని బాధను కళ్ళతో కక్కుతున్నాడు. ఈ చిత్రహింస భరించలేని సీత యిల్లు వదలి వెళ్ళింది.

ఎక్కడికి ?

ఆమె పురిటికి పుట్టింటికి పోతున్నదని ఇరుగు పొరుగును నమ్మించాడు రవి.

కానీ ఆమె నిజంగానే గర్భవతా ?

గర్భవతి అయితే పుట్టబోయే బిడ్డగతి ఏమిటి ?

ఈ ఒక్క చిన్న తప్పే రవి రాసే ఒక పెద్ద నవలకు కథావస్తువయింది.

చివరికి ఈ సమస్య ఎలా పరిష్కరించాలో ఎవరికీ పాలుపోలేదు.

మీరైతే ఏం చేస్తారు ?

పాటలు

మొదటి పాట

రచన : ఆరుద్ర
పాడినవారు : పి. సుశీల

చల్లని వెన్నెల కురిసే వేళ
చక్కని యమునా తీరమున
మాధవ దేవుని కౌగిటవాలి
రాధిక ఏమని తలచినది

మధురము కాదా మన జంట
సాగును రాధిక నీ వెంట
మమతలు పూచే పొదరింట .... పూ పొదరింట

సరసాల కెరటాల జలకాలు ఆడాలి స్వామీ
శృంగార రంగాల సయ్యాట లాడాలి స్వామీ

నీ అధరము మధురిమలు
వికసించిన సరిగమల
మురళీ రవళీ విని నటనము చేయాలి

అనురాగ తీరాల అహరహము విహరించుదామా
ఆనంద శిఖరాల తిలకించి పులకించుదామా

మన వలపుల కిలకిలతే
సెలయేరుల గలగలలై
ఎదలో సుధలే కలకాలము చిలకాలి ॥చల్లని వెన్నెల॥

రెండవ పాట రచన : వేటూరి

పాడినవారు : యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, విజయలక్ష్మి

అతడు : దిగివచ్చె దిగివచ్చె దివ్య తనులతిక
సురలోక శృంగార రసరేఖ మేనక

వనమయూరిలా వచ్చింది
పరువపు సిరిపురి విప్పింది

తాపమున తాపసిని చూసింది
మరుని చాపము వోలె నిలిచింది
కంకణ ధ్వనులతో పిలిచింది

ఆమె : తపము చాలించి
ప్రణయ నాదమ్ము వినుమా
పడతి కౌగిట
కైవల్య పదము గనుమా
లీల శృంగార సామ్రాజ్య మేలుకొనుమా
రమ్ము మునిరాజ చంద్రమా, రక్తిగనుమా

మూడవ పాట రచన : ఆరుద్ర

పాడినవారు : పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం

అతడు : నా ఒడిలో నీవు ఒరగాలిలే
కౌగిలిలో సోలి కరగాలిలే
అనుకోని అనుభవమే
మనకోసం విరిసింది ఇదేగా ఇదేగా సరాగం సరాగం

ఆమె : నీ ఒడిలో నేను ఒరిగేనులే
కౌగిలిలో సోలి కరిగేనులే
అనుకోని అనుభవమే
మనకోసం విరిసింది ఇదేగా ఇదేగా సరాగం సరాగం

ఆమె : నీవు ఊసులాడితే.... వీచు మలయ మారుతం
నీవు మేను మీటితే – మ్రోగు విమల గానమే

అతడు : చేయి చేయి కలిపినా, మోము మోము చేర్చినా
ముద్దుమీద కొత్తముద్దు, ముచ్చటించుకుంటున్నా
నా తనివే తీరదులే – కోరికలే ఊరునులే

ఇద్దరు : ఇదేగా .... ఇదేగా .... సరాగం .... సరాగం

అతడు : చూపు ఎచట నిలుపను .... నీ, రూపమంతా అందమే
అందమెంత తాగినా, అధిక మగును దాహము

ఆమె : ఇచ్చి పుచ్చుకుంటె పెచ్చుతుంది మోహం
మోజు పెంచుతుంది మొదటి మొదటి ప్రణయం
అనుబంధం బిగిసింది – ఆనందం కురిసింది

ఇద్దరు : ఇదేగా .... ఇదేగా .... సరాగం సరాగం ..

నాల్గవ పాట

రచన : ఆచార్యఆత్రేయ
పాడినవారు : వాణీజయరాం

ఏందిరో సిన్నోడా నువ్వెంత
ఈడ్చి యీడ్చి కొలిస్తే జానెడంత

నిలబడి చూస్తావు పగలంతా
నెమరేసు కుంటావు రేత్తిరంతా ॥ఏందిరో॥

పళోడివని నేనూరుకుంటే – పంతానికొస్తావు సైయ్యంటా
మొనగాళ్లు లేరనా నీకన్నా – మొహం వాచిపోయి నేనున్నానా
ముద్దుగా చూస్తివా – ఒద్దిగా వుంటివా
మోజు నీకు రోజురోజు పెంచనా ॥ఏందిరో॥

మల్లుచొక్కా– జేబులో పచ్చనోటు
మల్లి మల్లి చూపించి వూరించకు
వచ్చిరాని మీసాలు అట్టె దువ్వకు
కచ్చిపోతు దాన్ని నన్ను రెచ్చగొట్టకు
ఎఱ్ఱెత్తిపోయానా ఎదురెత్తు ఏశానా
ఎల్లకిలా పడతావు కొత్త గిత్తా ॥ఏందిరో॥

అయిదవ పాట

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

ఎందుకు నాకొక మనసిచ్చావు
మనసుకు వయసును తోడిచ్చావు
వయసులోని ఆశలను – మనసులోని ఆవేశాలను
పెంచి పెంచి ముంచేశావు – నను ముంచేశావు ॥ఎందుకు॥

తీగనైతే పూవై పూచి వాడేదాన్ని
మాకునైతే కాయై పండై రాలేదాన్ని
మనిషిగ పుట్టి మనసుండబట్టి

ఈ మచ్చ నాకు వచ్చింది
అది చిచ్చై నన్నిటు కాల్చింది ॥ఎందుకు॥

కాలు జారితే నేలదికాదా లోపం
కలలు కంటే కన్నులదేనా పాపం
అనుకోలేను యిది న్యాయమని – అడగలేను మన్నించమని
కాదన్న భార్యగా జీవించలేను–కాబోవు తల్లిగా మరణించలేను

ఆరవ పాట

రచన : ఆచార్య ఆత్రేయ
పాడినవారు : పి. సుశీల

కన్నతల్లులూ కథ చెబుతారు
చిన్నపిల్లలు ఊఁ కొడతారు
ఊఁ అనలేవు, ఏమనలేవు –
నా కథ నీకు ఎలా చెప్పను ?

నాలుగే గోడలు అన్ని ఇళ్ళకు
ఒక్కటే గడపరా లోనకు బయటకు
మాటగాని మనిషిగాని దాటరాదు వాటిని
పరుల తప్పు దాచేందుకే మనసు వున్నది ॥కన్నతల్లులూ॥

నాన్నలేని వాడంటే నవ్వుతారు.... నలుగురు నవ్వుతారు
అమ్మలేకపోతే పాపమంటారు.... అయ్యో పాపమంటారు
నాన్న బిడ్డగానే నువ్వు వుండిపోరా
ఈ మచ్చబడిన అమ్మమాట మరచిపోరా.... ॥కన్నతల్లులూ॥

సాంకేతిక వర్గం

కథ — బాలమురుగన్
మాటలు — ఆచార్య ఆత్రేయ, గణేష్‌పాత్రో
పాటలు — ఆచార్య ఆత్రేయ, ఆరుద్ర, వీటూరి
పాడినవారు — పి. సుశీల, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం
వాణీజయరాం, విజయలక్ష్మి
రికార్డింగ్ మాటలు — (ప్రసాద్)
పాటలు రీరికార్డింగ్ — ఎ. ఆర్. స్వామినాథన్ (విజయాగార్డెన్స్)
ప్రొసెసింగ్ — ఎస్. రంగనాథన్ (విజయా లేబొరేటరీ)
అవుట్‌డోర్ యూనిట్ — శారదా ఎంటర్ ప్రైజెస్
సెట్ ప్రాపర్టీస్ — సినీ డెకార్స్
స్టిల్స్ — యం. సత్యం (జైహింద్ స్టూడియో)
పబ్లిసిటీ డిజైన్సు — నరసింహారావు (సందీ ఆర్ట్స్)
ప్రెస్ రిలేషన్స్ — శ్రీనివాస్
ప్రెస్ పబ్లిసిటీ — లక్ష్మి పబ్లిసిటీస్
మేకప్ — పి. నాగేశ్వరరావు, సత్యనారాయణ, కృష్ణ, సంతానం
శిరోజాలంకరణ — రాము — శకుంతల
కాస్ట్యూమ్స్ — బి. నారాయణరావు సహాయకుడు — వి. నారాయణ
నృత్యం — పసుమర్తి కృష్ణమూర్తి, శీను, తార
సహకార దర్శకుడు — ఎస్. సి. చక్రవర్తి
సహాయ దర్శకులు — ఎమ్. నందకుమార్, గోగినేని రాఘవరావు
కూర్పు — కృష్ణస్వామి, బాలు సహాయకుడు — బి. శ్యామ్
కళ — జి. వి. సుబ్బారావు
డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ — ఎన్. బాలకృష్ణ బి. ఎ. S.I.C.A
సహాయకుడు — జి. ఫిలిప్స్
సంగీతం — కె. వి. మహదేవన్ సహాయకుడు — పుహళేంది
స్టూడియో — ప్రసాద్

శ్రీ పద్మనాభ, విజయవాడ-3

సి. పి. ఆర్. ప్రొడక్షన్స

సీత గీత దాటితే



స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: **శ్రీధర్**

నిర్వహణ: **ఎ. పూర్ణచంద్రరావు**

నిర్మాత: **సి.పి. రెడ్డి**

సంగీతం: **కె.వి. మహాదేవన్**